బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు సమ న్యాయం

ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

● ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి, డిసెంబర్ 8 : బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ అన్నివర్గాలకు సముచిత స్థానం కల్పించి వారి సంక్షేమం, అభివృద్ధికి చర్యలు తీసుకున్నారని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. శుక్రవారం గాంధీనగర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలతో పాటు అగ్రవర్ణాల్లో ఉన్న పేదల సంక్షేమానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి అనేక పథకాలు, కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఆ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం యథావిధిగా కొనసాగించాలన్నారు. నియోజవర్గాన్ని మరింత అభివృద్ధిచేస్తానని చెప్పారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు ఎర్రం శ్రీనివాస్‌గుప్తా, ఏలూరు నరేందర్, శ్రీనివాస్, విక్తేశ్వర్, బాలచందర్, రమేశ్, శ్రీనివాస్, రమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

సీఎం రేవంత్‌రెడ్డితో బీసీ సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్‌యాదవ్

కాచిగూడ, డిసెంబర్ 8 : పెండింగ్‌లో ఉన్న బీసీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల నిధులను విడుదల చేయాలని బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్వర్‌యాదవ్ కోరారు. నూతన సీఎం రేవంత్‌రెడ్డిని రాజేశ్వర్‌యాదవ్ శుక్రవారం ప్రజాభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. రవి, కుమార్, సాయివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న హరికథాగానం..

భక్తమార్కండేయ హరికథాగానం చేస్తున్న భాగవతార్

ముషీరాబాద్, డిసెంబర్ 8: శ్రీపూర్ణయజ్ఞ కళాపీఠం, కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో పద్మకాలనీ శంకరమఠంలో నిర్వహిస్తున్న హరికథా మహోత్సవాల్లో భాగంగా చివరి రోజు శుక్రవారం ప్రదర్శించిన భక్తమార్కండేయ హరికథా గానం పలువురినీ విశేషంగా ఆకట్టుకుంది. పాల రామాంజనేయులు బృందం ప్రదర్శించిన భక్తమార్కండేయ హరికథా గానం అలరించింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత వల్లీశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని కళాకారులను సత్కరించారు. కె. కృష్ణారావు, సుబ్బారావు, శ్రీపూర్ణయజ్ఞ కళాపీఠం కార్యదర్శి ముట్నూరి కామేశ్వరరావు, కిన్నెర ఆర్ట్ థియేటర్స్ కార్యదర్శి మద్దాళి రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న బాలరాజ్‌గౌడ్

చిక్కడపల్లి, డిసెంబర్ 8 : గౌడ, కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున సమస్యలు పరిష్కరించాలని గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సాయంత్రం చిక్కడపల్లిలోని సమన్వయ కమిటీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజు రోజుకూ తరుగుతున్న కల్లుగీత వృత్తిని ఆధునీకరించాలని కోరారు. కల్లుగీత కార్పొరేషన్‌కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని అన్నారు. ఈ సమావేశంలో కమిటీ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టె వినయ్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాలేరుకు శుభాకాంక్షలు..



అంబర్‌పేట నియోజకవర్గం ఎమ్మెల్యేగా రెండోసారి గెలుపొందిన కాలేరు వెంకటేశ్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ మేరకు బాగ్‌అంబర్‌పేట డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాలకృష్ణగౌడ్, తొలుపునూరి కిరణ్‌గౌడ్ శుక్రవారం ఎమ్మెల్యేను కలిసి అభినందనలు తెలిపారు. ఎన్నికల్లో విజయం సాధించిన రోజున ఎమ్మెల్యే కుమారుడు కాలేరు మణికాంత్ ఎమ్మెల్యేను పైకి ఎత్తుకొని సంతోషం వ్యక్తం చేస్తున్న ఫొటోను వీరు ఎమ్మెల్యేకు జ్ఞాపికగా అందజేశారు. – అంబర్‌పేట, డిసెంబర్ 8

అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు జీఎన్ కేశవ్, అభిషేక్‌రెడ్డి

ముషీరాబాద్, డిసెంబర్ 8 : అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జీఎన్ కేశవ్, పీసీసీ అధికార ప్రతినిధి అభిషేక్‌రెడ్డి , సీనియర్ నేత గుర్రం శంకర్ తెలిపారు. శుక్రవారం అడిక్‌మెట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. తమ పార్టీ అధినేత సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా శనివారం(నేటి) నుంచి ప్రారంభించనున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతో మంది పేదలకు సహాయకారిగా దోహదపడబోతుందన్నారు. మహాలక్ష్మి పేరిట అమలు చేయబోతున్న పథకం రాష్ట్రంలో మహిళా సాధికారత సాధనకు ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాన్ని పేద, మధ్య తరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంతో ఆరు గ్యారంటీల అమలు క్రమంగా ముందుకు సాగుతుందన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

చిక్కడపల్లి, డిసెంబర్ 8 : అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ అన్నారు. గాంధీనగర్ డివిజన్‌లోని నర్మద నర్సింగ్ హోమ్ సమీపంలో నిర్మిస్తున్న నూతన వీడీసీసీ రోడ్డు పనులను శుక్రవారం కార్పొరేటర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నూతన రోడ్డు పనులను పదిహేను రోజుల్లో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు వినయ్‌కుమార్, జీహెచ్ఎంసీ ఏఈ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేశ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు. .

పుట్‌పాత్‌పై వృద్ధురాలు మృతి

కాచిగూడ, డిసెంబర్ 8: వృద్ధురాలు మృతి చెందిన ఘటన కాచిగూడ పరిధిలో జరిగింది. ఏఎస్సై మోతిలాల్ తెలిపిన ప్రకారం.. గుర్తుతెలియని వృద్ధురాలు(65)కాచిగూడ రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న పోస్టాఫీస్ పుట్‌పాత్‌పై గురువారం రాత్రి మృతి చెందింది. సమాచారం అందుకున్న కాచిగూడ పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించారు. మృతురాలు ఒంటిపై పసుపుపచ్చ రంగు జాకెట్, ఆకుపచ్చ రంగు చీర ధరించి, ఎత్తు 5.0 ఉన్నటు తెలిపారు. వివరాలకు 9059008010లో సంప్రదించాలి.

అయ్యప్పస్వామికి పూజలు..

గోల్నాక డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకుడు బి.నర్సింగ్‌రావు యాదవ్ స్వగృహంలో అయ్యప్ప స్వామి పడిపూజ శుక్రవారం జరిగింది. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ దంపతులు ఈ పూజలో పాల్గొన్నారు. అయ్యప్పస్వాములు హాజరై భజనలు చేశారు. అనంతరం వారికి భిక్షను నిర్వహించారు. – అంబర్‌పేట, డిసెంబర్ 8

ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు సన్మానం ..

ముషీరాబాద్ ఎమ్మెల్యేగా ముఠా గోపాల్ విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దినేశ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.అశోక్, రాము. తదితరులు పాల్గొన్నారు. – చిక్కడపల్లి, డిసెంబర్ 8

ముగిసిన బాలోత్సవాలు..

సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రెండురోజులుగా కొనసాగుతున్న తెలంగాణ బాలోత్సవాలు శుక్రవారం వైభవంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో 102 పాఠశాలల నుంచి 6వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ఆక్స్‌ఫర్డ్ పాఠశాల అధినేత వేదకుమార్, భారత్ విద్యాసంస్థల అధినేత వేణుగోపాల్, తెలంగాణ బాలోత్సవ అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. – చిక్కడపల్లి, డిసెంబర్ 8

బాలలను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలి..

బాలలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కాచిగూడ రైల్వే డైరెక్టర్ బాలాజీ అన్నారు. ఆశ్రిత కైలాశ్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ ప్రోగ్రామ్ డైరెక్టర్ వి.పర్వతాలు ఆధ్వర్యంలో బాలల అక్రమ రవాణాను అరికట్టాలని కాచిగూడ రైల్వేస్టేషన్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ.. వ్యాపార సముదాయాల్లో బాల కార్మికులుగా పని చేస్తే 1098కు సమాచారం అందించాలని వెల్లడించారు. సీహెచ్ జగన్‌మోహన్‌రెడ్డి, రైల్వే ఎస్సై రజిత, శేఖర్, సిబ్బంది పద్మ, అక్షయ్, కిరణ్, రమేశ్, కృష్ణవేణి పాల్గొన్నారు. – కాచిగూడ, డిసెంబర్ 8

శ్రీ వీరభద్రస్వామి కల్యాణ పోస్టర్ ఆవిష్కరణ

ఈ నెల 18వ తేదీన కర్మాన్‌ఘాట్‌లోని ఏపీఆర్ గార్డెన్స్‌లో నిర్వహించే శ్రీ వీరభద్రస్వామి కల్యాణానికి భక్తులు హాజరుకావాలని శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ప్రధాన కార్యదర్శి కాసుల వినోద్ తెలిపారు. శుక్రవారం తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి నందిని విక్రమార్క వీరభద్రస్వామి కల్యాణ మహోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సాయికిరణ్, మల్లికార్జున్, ఆనంద్, విజయ్‌పాటేల్, నరసింహ, విష్ణువర్ధన్, హరిబాబు పాల్గొన్నారు. – కాచిగూడ, డిసెంబర్ 8